కథ

# జీవన వేదాంతం

ముచ్చటగా మూడో సారి కూడా పదో తరగతి పరీక్ష తన్నింది అయినా పెద్దగా ఏం ఫీల్ కాలేదు వేణు.

''మళ్ళీ ఫెయిలా?'' గుడ్లురిమి చూస్తూ అడిగాడు తండ్రి సీతారామ్.

''ఏం చేస్తాం..బ్యాడ్‌లక్!''

''బ్యాడ్‌లక్ కాదు..బ్యాడ్ ప్రిపరేషన్..ఆర్..నిల్..ప్రిరేషన్!''

''పోనీ అలాగే అనుకో నాన్నా- శివుడాజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదంటారు. నేను బాగా ప్రిపేర్ కావాలన్నా అసలు నాకు పుస్తకాలు ముందేసుకుని చదవాలన్న బుద్ధిపుట్టాలన్నా..ఆ పైవాడి ఆజ్ఞ కావాలికదా''

''నువ్వు-సుష్టుగా భోజనం చేయడానికీ, రోడ్లెంట బలాదూరు తిరుగుడు తిరగడానికి, పగలూ రాత్రీ మంచం మీద దున్నపోతులా పడి నిద్రపోవటానికీ కూడా శివుడి ఆజ్ఞ కావాలా?'' అడిగాడు సీతారామ్.

''వైనాట్?'' ఎదురుప్రశ్న వేసాడు వేణు.

''ఛట్! నోర్మూయ్..వెధవ! ఆడలేక మద్దెల ఓడన్నట్టు..నీకు చదవటం చేతకాక నింద దేవుడి మీద వేస్తున్నావా? నీలాంటి సోమరిపోతుల్ని ఆ దేవుడు కూడా క్షమించడు'' అంటూండగా వంటింట్లో నుంచి పరుగు పరుగున వచ్చింది పద్మావతి. భార్యను చూడగానే సీతారామ్ కోపం తారాస్థాయికి చేరుకుంది.

''వీడికి ఈ వేదాంతం నేర్పింది నువ్వేనా? చిన్న వయసుకే ఎంత ముదిమి మాటలు మాట్లాడుతున్నాడో చూడు. అన్నీ నీ మాటలు, నీ చేష్టలే వచ్చాయి. వాడికి స్వశక్తిమీద నమ్మకం లేదు. అంతా దేవుడిమీద వదిలేసి, చేతులు కట్టుకుని కూర్చున్నాడు. ఇలా అయితే ముందు ముందు వీడెందుకూ పనికిరాడు, అంతా నీ మూలంగానే! ఉద్యోగం కోసమని ఎక్కడో దూరంగా వుంటాను.



డా. కొఠారి వాణీ చలపతిరావు

నేను పిల్లల గురించి పట్టించుకునే టైము వుండదనే ఆ బాధ్యత నీకు ఒప్పగించి వెళితే నువ్వు చేసిన నిర్వాకం ఇదా?'' అన్నాడు కోపం, బాధ గొంతులో ధ్వనిస్తుండగా.

''అయ్యో...నేనేం చేసాను..నన్నంటారేమిటి..వాడు పరీక్ష ఫస్టులో పాసవ్వాలని నేను ఎంత మంది దేవుళ్ళకు ఎన్ని మొక్కులు మొక్కుకున్నానో. పరీక్షకెళ్ళేముందు వాడికి కూడా చెప్పాను. వెళుతూ..వెళుతూ గుడికెళ్ళి పరీక్ష ప్యాసయితే పది కొబ్బరికాయలు కొడతానని మొక్కుకుని వెళ్ళురా అని'' అంది పద్మావతి.

భార్య అమాయకత్వానికి నవ్వాలో ఏడ్వాలో అర్థం కాలేదు సీతారామ్‌కి. తను పొరపాటు చేసానని పద్మావతి ఎంతమాత్రం అనుకోవటం లేదు. పైపెచ్చు 'తనే కరెక్ట్ అనీ..నేనే తనను అనవసరంగా అన్ని మాటలు అన్నాననీ ఆమె అనుకుంటోంది. 'ఎలా ఈమెకు చెప్పటం?' అన్న సందేహంలో పడ్డాడు సీతారామ్.

''పద్మావతీ! నువ్వు ఎప్పుడూ పురాణాలు, దేవుడి కథల పుస్తకాలు చదువుతుంటావ్ కదా- వాటిలో ఏం చెప్పబడిందో అది ఏనాడూ నీ బుర్ర కెక్కలేదా? ఎవరయినా ఏ పనయినా కష్టపడి..అంకిత భావంతో, చిత్తశుద్ధితో చేయాలి- కాకుంటే ఆ ప్రయత్నంలో ఆటంకాలు ఏమీ రాకుండా కాపాడమని, కష్టానికి తగ్గ ఫలితం వచ్చేలా ఆశీర్వదించమనీ దేవుడిని వేడుకోవాలి. అంతేగానీ నేను తిని తిరుగుతాను...నువ్వు ఎగ్జామ్ హాల్‌కు వచ్చి నా పరీక్ష వ్రాసి పెట్టు దేవుడా! అని మొక్కుకుంటే ఆ దేవుడొచ్చి పరీక్ష రాస్తాడా?'' అన్నాడు.

సీతారామ్ భార్యకు, కొడుక్కి అర్థమయ్యేలా వివరిస్తూ అంతా విని- ''ఏదయినా రాసిపెట్టి వుండాలి లెండి. వాడికి ఆ సరస్వతీ కటాక్షం లేదనుకుని సరిపెట్టుకోక మనం చేయగలిగింది ఏమీ లేదు. ఆ తల్లి కటాక్షమే వుంటే..వాడి నాలుకమీద నాలుగక్షరాలు రాసి వుండేది కదా..అయినా మనుష్యులమయిన మనకు ఇంత అహం పనికిరాదు. అంతా నా చేతుల్లోనే ఉంది. ఆ దేవుడి దయ లేకుండా అంతా నేనే సాధించగలను అనుకోవడం అవివేకం, అజ్ఞానం. మీకు పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకోబోయే వరకు పని...పని! అది తప్ప ఒక దేవుడు..పూజ..పునస్కారం..వంటివి వుంటేగా?'' అంటూ చేతులు తిప్పుతూ వంటగదిలోకి వెళుతున్న భార్యను చూసి నీరుగారిపోయాడు సీతారామ్.

''అమ్మ చెప్పింది నిజమే నాన్నా..నిజానికి అమ్మకున్న జ్ఞానం నాకూ, మీకు కూడా లేవు. అమ్మకు ఎన్నెన్ని గొప్ప విషయాలు తెలుసో! అనర్గళంగా ఎంతసేపయినా ఆవిడ దేవుడి గురించీ, ఆయన మహిమల గురించీ మాట్లాడుతుంటే..గంటలు గంటలు అలా వింటూ ఉండిపోవాల్సిందే మనం'' పుత్రరత్నాన్ని చూసి కోపోద్వేగాలతో పిచ్చివాడిలా జుట్టుపీక్కున్నాడు సీతారామ్.

''అమ్మ ఎప్పుడూ అంటూ వుంటుంది- మీ నాన్న గొప్పభక్తుడు కావాలని ఆశించి మీ తాతయ్య, బామ్మ ఆయనకు దేవుడి పేరు పెట్టుకున్నారు. కానీ మీ నాన్న నాస్తికుడయ్యాడు చూడరా'' అని! ఎల్లప్పుడూ దైవచింతన కలిగివుండటం, పూర్వజన్మపుణ్యమట. అమ్మ చెబుతుంటుంది'' అంటూ ఎవరో ఫ్రెండ్ ఆటకు పిలిస్తే అర్థంతరంగా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు వేణు-ఆ మాటలకు ఆశ్చర్యపోతూ.

''నేను నాస్తికుడినా?'' అని పిచ్చివాడిలా తనలో తనే అనుకుంటూ ఎంతసేపో అలాగే ఉండిపోయాడు సీతారామ్. ఇంతలో- ''నాన్నా! మీ కాళ్ళకు దండం పెడతాను. ఇదిగో..ఈ అక్షింతలు నా తల మీద వేసి నన్ను ఆశీర్వదించండి'' అన్న కూతురు గౌరి గొంతు వినబడగానే చటుక్కున లేచి సర్దుకుని కూర్చున్నాడు.

''ఏంటమ్మా విశేషం? ఈరోజు నీ బర్త్‌డేనా?'' అని అడిగాడు. కూతురి పుట్టిన రోజు ఏ మాసంలో వస్తుందో గుర్తు తెచ్చుకునే ప్రయత్నం చేస్తూ.



''ఈరోజు నేను కన్నెతులసి నోము నోచుకున్నాను నాన్నా..అమ్మ మీ పాదాలకు దండం పెట్టి రమ్మంది''

''ఆ నోము నోచుకోవడం వల్ల నీకు చదువు బాగా వస్తుందని నీ నమ్మకమా తల్లీ''

''కాదు నాన్నా మంచి మొగుడొస్తాడట. అమ్మ చెప్పింది''

''చదువుకునే వయసులో పెద్ద చదువుల గురించి తప్ప-అప్పుడే పెళ్ళి గురించి ఆలోచనలేమిటమ్మా-తగిన వయసు వచ్చినప్పుడు నీకు మంచిమొగుడ్ని వెతికి తేవాల్సిన బాధ్యత నాది కదా''

''బాధ్యత నీది అయినంత మాత్రాన..ఆ దేవి వరం ఇవ్వనిదే..నాకు మంచి మొగుడు ఎలా వస్తాడు? అందుకే ఈ పూజలు..రోజుకు రెండుసార్లు రుక్మిణీకళ్యాణం, నూట ఎనిమిదిసార్లు దేవీ జపం కూడా చేస్తున్నాను''

''మరి చదువు సంగతి? ఈ సంవత్సరం కామన్ ఎగ్జామ్ కదా..ఎలా చదువుతున్నావ్? ఏదీ ఒకసారి నీ ప్రోగ్రెస్ రిపోర్ట్ తెచ్చి చూపించు'' అన్నాడు సీతారామ్ అనుమానంగా.

''ఎంత చదువుకున్నా ఆడపిల్లనయిన నేను రేపు అత్తారింటికి వెళ్ళి కాపురం చేసుకోవలసిందే కదా నాన్నా. భర్తకు వేళ పట్టున అన్నీ అమర్చి పెట్టడం, పిల్లల్ని చక్కగా పోషించుకోవటం

## అన్నీ అబద్ధాలే!

బెంగాలీ రసగుల్లా బిపాషాబసు తనమీద మీడియా రిపోర్ట్స్‌ని చూసి తెగ మండిపడుతోంది. రితూపర్ణ్‌ఘోష్ కొత్తచిత్రంలో నటించే ఛాన్స్ దక్కించుకున్న బిపాషా కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు నుంచి తప్పుకుందని మీడియా రాయడం తనకి ఎంతో బాధగా ఉందంటోంది. ఇందులో అసలు నిజం లేదంటోంది. రితూపర్ణ్ ఘోష్ ఇంకా స్క్రిప్ట్ సిద్ధం కాలేదని చెప్పారని అయితే మీడియా మాత్రం ఆ సినిమా నుంచి నేను వైదొలుగుతున్నానని రాయడం బాధ్యతా రాహిత్యమే అంటోంది.

ఇవి ముఖ్యంగానీ, పెద్ద చదువులు ఎందుకు? ఉద్యోగం చేయాలా ఊళ్ళేలాలా?''

తల తిరిగిపోయింది సీతారామ్‌కు.

''ఏ కాలంలో ఉన్నావమ్మా నువ్వు. ఇంత చిన్న వయసుకు అంత ముదిమి మాటలేంటి? ఆడవాళ్ళు ఈరోజుల్లో అన్ని రంగాలలో ఎంత ముందున్నారో ఎన్నెన్ని ఘన కార్యాలు సాధిస్తున్నారో తెల్సా నీకు? ఉద్యోగాలు చేస్తున్నారు..రాజ్యాలు ఏలుతున్నారు''

''నాకు అలా ఇష్టం లేదు నాన్నా''

కనీసం సంసారం చక్కగా దిద్దుకోవటానికి, పిల్లల్ని పద్ధతిగా పెంచటానికయినా ఇల్లాలికి చదువు వచ్చివుండాలని సర్వేలు చెబుతున్నాయి. అదయినా తెల్సా నీకు? ఒక ఎడ్యుకేటెడ్ మదర్, ఒక వర్కింగ్ ఉమన్ పిల్లలు పెరిగినంత సిస్టమ్యాటిక్‌గా, తెలివిగా, యాక్టివ్‌గా కేవలం గృహిణి అయిన తల్లుల పిల్లలు పెరగటం లేదట. ఈ విషయం విన్నావా ఎప్పుడయినా నువ్వు? రోజూ పేపర్ చదవటం, టీవీలో వార్తలు చూడటం, బుక్ రీడింగ్ ఇలాంటివి చెయ్యవా నువ్వు?'' ఆశ్చర్యంగా ప్రశ్నించాడు సీతారామ్.

''అలాంటివి చేస్తే చెడిపోతారట ఆడపిల్లలు. అమ్మ చెప్పింది. అయినా చదువు చదువుకుంటే వచ్చేదా నాన్నా..మన ముఖాన ఆ దేవుడు ఆ రాతరాస్తే వచ్చేది గానీ'' అని సింపుల్‌గా సమాధానం చెప్పింది గౌరి.

అప్పుడు అర్ధమయింది సీతారామ్‌కు తన కుటుంబం ఎంతటి ప్రమాదపు అంచున నిల్చొని వుందో. దాంతో అతనికి భయం, తనమీద తనకు చిరాకు కలిగాయి. బాధ్యతాయుతమైన పెద్ద ఉద్యోగంలో వుండి, ఎప్పుడూ టూర్లు, కాన్ఫరెన్సులు అంటూ తిరుగుతూ ఇంటిని నిర్లక్ష్యం చేసాడు తను. దాని ఫలితమే ఇది. పిల్లలిద్దరికీ తల్లి ఆలోచనా విధానం, అలవాట్లు, నమ్మకాలు బాగా వంటబట్టాయి. దాంతో చాదస్తం, స్వశక్తి మీద అపనమ్మకం వాళ్ళ మెదళ్ళ వరకూ పాకి వికసించవలసిన వాళ్ళ భావాలను ముడుచుకునేలా చేస్తోంది. ఇది ఇంకా ఇలాగే కొనసాగితే, పిల్లల భవిష్యత్తు ఎదుగూబొదుగూ లేకుండాపోతుంది. ఇన్నాళ్ళూ, ఈ విషయం గమనించక కళ్ళు మూసుకుని కూర్చున్నందుకు నన్ను నేను నిందించుకోవాలి. ఇకనైనా మేల్కొని తక్షణం..వాళ్ళనొక మంచి బాట పట్టించకపోతే తండ్రిగా తన బాధ్యతారాహిత్యానికి జీవితాంతం తనను తాను క్షమించుకోలేడు అన్న ఆలోచన రాగానే వేణును హైదరాబాద్‌లో హాస్టల్‌లో వుంచి చదివించాలని, గౌరిని విద్యాధికుల కుటుంబమైన తమ మిత్రుని ఇంట్లో పేయింగ్ గెస్ట్‌గా వుంచి, మద్రాస్‌లో చదివించాలనీ నిర్ణయానికి వచ్చాడు.

తన నిర్ణయాన్ని భార్య పద్మావతికి కూడా చెప్పదలుచుకోలేదు. ముందుగా చెబితే ఆమె ప్రభావం నుంచి పిల్లల్ని దూరంగా పంపించటం చాలా కష్టం. తల్లి ప్రభావం అది మంచిదైనా, మూర్ఖమైనదైనా పిల్లలమీద ఎంత బలంగా వుంటుందో మరొకసారి తలుచుకుని ఆశ్చర్యపోయాడు సీతారామ్.

తనకు పద్దెనిమిదేళ్ళ వయసులోనే పద్మావతితో పెళ్ళి జరిగిపోయింది. అందంగా వుందని, ఆస్తిపాస్తులు దండిగా వున్న బావమరుదులు లేని సంబంధమని నాన్న తనకు పద్మావతితో పెళ్ళి నిశ్చయం చేసాడు. అందులో ఆయన స్వార్ధమూ ఉందని అప్పుడు తనకు తెలియదు. తనకు ఎలాంటి భార్య కావాలి, చదువుకున్న స్త్రీ వల్ల కుటుంబానికి ఎంత లాభం? వంటి ఆలోచనలు లేని చిన్న వయసు తనది. అందుకే తండ్రి చూపించిన అమ్మాయి మెళ్ళో మూడు ముళ్ళు వేసాడు. పద్మావతిని చేసుకున్నందుకు ఇప్పటికీ తన బాధపడటం లేదు. పాతికేళ్ళ సహజీవనం అత్యంత సన్నిహితత్వాన్ని ఆమెతో తనకు జత చేసి పెట్టింది. తన భార్య అంటే తనకు చాలా ప్రేమ. కానీ ఆమె అమాయకత్వం, అతి నమ్మకాలు, ఎదుటివాళ్ళు చెప్పింది ససేమిరా వినని మొండితనం ఇవే నచ్చవు.

## జోడీ నెంబర్1

**తారల అనుబంధాల గురించి ఎంత చదివినా తనివితీరదు. అందుకేనేమో మీడియా వారి గురించి ఆసక్తికరమైన కథనాల్ని అందిస్తుంది. ఒక ప్రక్క టేపుల వ్యవహారం నడుస్తుంటే సల్మాన్-కత్రినాల జంట ముంబైలోని రెస్టారెంట్‌ల చుట్టూ తిరుగుతోందిట. మంచి సెక్సీ డ్రెస్‌తో అందర్నీ అలరించే కత్రినా కంట కూడా కన్నీరు కన్పించిందిట. కారణం ఏమిటో కొన్నాళ్లాగితే గానీ తెలియదు మరి. మీడియా కన్ను గప్పి తిరగలేక వీళ్లిద్దరూ ఎంత అవస్థ పడుతున్నారో కదా!**



అవి ఆమె వరకే పరిమితం కాకుండా పిల్లల మీద కూడా తమ ప్రభావాన్ని చూపడం ఆందోళనకు గురిచేస్తోంది సీతారామ్‌ని. పిల్లల పెంపకం విషయంలో తల్లిదండ్రులు కనబరిచే నిర్లక్ష్యం, బద్ధకం, బాధ్యతారాహిత్యం పిల్లల్ని ఎటు తీసుకెళతాయో! వాళ్ళ భవిష్యత్తును ఎంత ప్రమాద స్థితిలో పడేస్తాయో స్వయంగా చూసి, అనుభవించిన వ్యక్తి సీతారామ్. అందుకే అంత మనస్తాపానికి గురవుతున్నాడు.

తన పిల్లలకు దిశానిర్దేశం చేయాల్సి వచ్చిన ఆ కీలక తరుణంలో అనుకోకుండా అతని బాల్యం వచ్చి అతని కళ్ళముందు నిలవటం మొదలుపెట్టింది.

★ ★ ★

వీరభద్రరావుగారంటే పేరుకు తగ్గట్టే గంభీరమైన విగ్రహం. ఊరంతటినీ హడలెత్తించే అతిక్లిష్ట వ్యక్తిత్వం. తాత, తండ్రి సంపాదించి ఇచ్చిపోయిన వంద ఎకరాల సుక్షేత్రమైన పొలం, దివాణంలాంటి పెద్ద ఇల్లు. ఆయనకు జమీందారీ దర్జాను తెచ్చిపెట్టాయి. నుదుటన పొడుగాటి బొట్టు, ఉంగరాల జుత్తు, బుర్రమీసాలు, పొన్ను కర్ర, కిర్రు చెప్పులు, పొందూరు పంచె, ఉత్తరీయం, వాలుకుర్చీ, లంకపొగాకు

చుట్టు ఇవన్నీ కలిపితే వీరభద్రరావుగారు అవుతారు. తరతరాలుగా కూర్చొని తిన్నా తరగతి ఆస్తి తనది. అన్న ధీమాతో పనేమీ చేయకుండా నిజంగానే కూర్చుని తినటానికి అలవాటుపడిపోయాడు ఆయన. ''నేను పని చెయ్యడం ఏమిటి?'' అన్న అహం ఆయన్ని ఏనాడూ 'అరక' పట్టనివ్వలేదు. పొలం వైపు తొంగి చూడనివ్వలేదు. పోనీ-అలా కూర్చుని తిన్నా ఆయన తరం దర్జాగానే గడిచిపోయేది.

కానీ-ఉన్నట్టుండి ఓ రోజు ఆయన మనసు విలాసాల వైపు మొగ్గు చూపింది. టౌన్‌లో కాపురముండే ఓ వెలయాలు నీలవేణి వలలో పడి..దొంగచాటుగా ఆమె ఇంటికి రాకపోకలు సాగించాడు. ముందు గుట్టుగా సాగిన ఆ రంకు రాను రాను రట్టయి ఊరంతా గుప్పుమంది. అయినా వీరభద్రరావుగారిని ఎవరూ పన్నెత్తు మాట అనే సాహసం చేయలేదు. ఒక వ్యసనం ఎన్నో వ్యసనాలకు దారితీయటంతో కొండలాంటి ఆస్తి క్రమక్రమంగా తరిగిపోవటం మొదలుపెట్టింది.

అప్పుడు సీతారామ్ వయసు పన్నెండేళ్ళు.

మెడలో పులిగోరు పతకం, పట్టులాల్చీ, పైజమా, ఎక్కడికెళ్ళినా కచ్చడం బండిలో ప్రయాణంతో కొంతకాలం దొరబాబులా పెరిగిన అతను రాను రాను మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి స్థాయికి దిగజార వలసి వచ్చింది.

తెలిసీ తెలియని వయసులో అతని తండ్రి ప్రవర్తన..ఇంటి పరిస్థితులు ఆ లేత మనసు మీద చాలా ప్రభావం చూపించాయి. మెడ తిరగని నగలతో పార్వతీదేవిలా ఉండే అమ్మ..తన ఒక్కొక్క నగా నాన్న ఉంపుడుగత్తె ఇంటికి చేరుతుండటంతో సర్వం కోల్పోయి శోకమూర్తిలా దీనావస్థలో ఉండటం చూసి తట్టుకోలేకపోయాడు బాలసీతారామ్.

అమ్మ జీవితంలోని వెలితికి, కుటుంబ ఆర్థిక పరిస్థితి తలకిందులుకావటానికి కారణం నాన్నే అన్న ఆలోచన పదే పదే అతని మనసులో చోటు చేసుకుని అస్థిమితానికి గురిచేసేది.

అలాంటి సమయంలోనే తండ్రి మీద కోపం, ద్వేషం కలిగేవి ఆ పసిమనసులో. వీరభద్రరావుగారి కుటుంబమంటే ఊరందరికీ అలుసైంది క్రమక్రమంగా. అతను ఎప్పుడు ఏ పొలం బేరం పెడతాడో, ఏ గొడ్డును ఏ వస్తువును అమ్ముతాడో కొనుక్కుందాం తక్కువ ధరకు అన్నట్టు ఎదురుచూస్తుండేవాళ్ళు ఆ ఊరి జనం.

చూస్తూండగానే రెండేళ్ళలోనే వీరభద్రరావు గారి ఆస్తికి కాళ్ళొచ్చి ఇల్లు దాటి, పొలం గట్టుదాటి వెళ్ళిపోవటం మొదలుపెట్టాయి.

ఉన్నదంతా పీల్చిపిప్పి చేసి, ఇక ఏమీ మిగలలేదని తెలిసాక అప్పుడు గానీ ఆయన్ని వదలలేదు ఆ నీలవేణి.

భర్త ప్రవర్తనను, కుటుంబ ఆర్థిక పరిస్థితి దిగజారడాన్ని చూసి తట్టుకోలేని అమ్మ గుండె ఆగి మరణించటంతో, ఇక ఆ ఊరిలో ఉండలేక చదువు పేరిట పట్నం వచ్చాడు సీతారామ్.

పడగనీడలాంటి తండ్రి ఆధిపత్యం, అహంకారం నుంచి తప్పించుకొని బయటికి వచ్చాకగానీ జీవితం అంటే ఏమిటో అర్థం కాలేదు సీతారామ్‌కి. తనకు ఏమీ లేదు. తనకు తనవాళ్ళెవరూ లేరు అన్న విషయం తెలుసుకున్నాక కష్టించే స్వభావం, పట్టుదల, ఓ జీవిత లక్ష్యం అతనికి అలవడ్డాయి. అవే అతన్ని ఈనాడు ఉన్నతస్థితిలో నిలబెట్టడానికి కారణాలయ్యాయి. బాధ్యతగల తండ్రిగా ఆలోచింపచేసి ఆరోగ్యపూరిత వాతావరణాన్ని కుటుంబానికి అందించేలా చేసాయి.

వేణును హాస్టల్లో, గౌరిని తన మిత్రుని ఇంట్లో ఉంచాక భార్య పద్మావతిని తన వర్కింగ్ ప్లేస్‌కు తన వెంట తీసుకెళ్ళాడు సీతారామ్. పిల్లల పట్లే కాదు పసిపిల్లల మనస్తత్వం వున్న భార్య పట్లా తనకు కొన్ని బాధ్యతలున్నాయని అనిపించి పరిమితమైన ఇల్లు, వాకిలి, వంట గది, పూజగది వంటి గుడుగుడు గుంజం బతుకు నుంచి బయటికి తెచ్చి, ఆమెకు కొత్తప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేస్తున్నాడు సీతారామ్.

★ ★ ★

ఆరోజు-సీతారామ్ ఆఫీసు నుంచి ఇంటికొచ్చేసరికి ఆరుబయట మంచం మీద కూర్చుని సిగరెట్ తాగుతూ కనిపించాడు తండ్రి వీరభద్రరావు.

ఆయన్ని చూడగానే అతనిలో పితృప్రేమ ఏమీ పొంగి పొర్లిపోలేదు. అలా అని 'ఎందుకొచ్చాడు ఈ పీడాకారం-' అనీ అనిపించలేదు.

మనసు మౌనంగా, ముభావంగా, నిరాసక్తిగా ఉండిపోయింది.

''ఎప్పుడొచ్చారు?'' అని అడిగాడు- ఆ అడగటంలో మర్యాదకన్నా, కేవలం పలకరింపుపాలు ఎక్కువుంది.

''సాయంత్రం బండికి వచ్చాను. నన్ను చూసి కూడా కోడలు ఏదో క్లాసుంది అంటూ వెళ్ళిపోయింది'' అన్నాడు వీరభద్రరావు. ఆ అనటంలో తనకు మర్యాద సరిగా జరగలేదన్న నిష్ఠూరం, కోడలి మీద ఫిర్యాదు ఉన్నాయి.



## హేపీ రవీనా!

**సినిమా వేరు, జీవితం వేరు. అయితే సినిమాలోలాగే జీవితంలో కూడా హేపీగా సాగిపోతే అంతకంటే కావలసింది ఏమి ఉంటుంది చెప్పండి. రవీనాటాండన్ జీవితం ఇప్పుడు ఇలాంటి ఆనందానుభూతులతో ముందుకి సాగుతోంది. పెళ్లి చేసుకుని, తల్లయ్యాక బాధ్యతలు పెరిగినా కొత్తదనంతో కూడిన జీవితం ఆమెని మంచి మూడ్‌లోకి మార్చేస్తోంది. కూతురు రషా, భర్త అనిల్‌తడానీతో కాలక్షేపం చేస్తూ హేపీగా జీవితాన్ని గడిపేస్తోంది. కొన్నాళ్ళు ఈ లైఫ్‌ని ఎంజాయ్ చేశాక మళ్లీ తెరమీదికి వస్తానంటోంది ఆనందంగా రవీనా.**

సీతారామ్ మాత్రం మనసులోనే భార్యను మెచ్చుకున్నాడు.

''కాఫీ తాగుతారా?'' మళ్ళీ ఫార్మాలిటీగానే అడిగాడు.

''వద్దులే''

ఆ అనే పద్ధతిలో 'కావాలన్న' ధ్వని ఉండటంతో ఫ్లాస్కులోనుంచి కాఫీ రెండుకప్పుల్లో పోసి, తండ్రికొకటి ఇచ్చి, తను మరొకటి తీసుకుని ఆయనకు అభిముఖంగా కూర్చోవటం ఇష్టంలేక పక్కకు తిరిగి కూర్చున్నాడు. ఎదురుగా కూర్చుంటే ఆయన మాసిపోయిన ధోవతీ, పెరిగిన గడ్డం, లోతుకుపోయిన కళ్ళు కనిపిస్తాయి. వాటిని చూడలేక కాదు, చూసి అందుకు కారణమైన ఆ వ్యక్తి మీద ద్వేషం పెంచుకోవటం ఇష్టంలేక అటు తిరిగి కూర్చున్నాడు. అదీగాక ఎదురెదురుగా కూర్చుంటే ఆయన కళ్ళల్లోకి చూస్తూ మాట్లాడాల్సి వస్తుంది. అది ఆయనకు ఇబ్బందికరంగా ఉండకపోయినా, తనకు ఉంటుంది 'పెద్దవాడు..తండ్రి' అన్న భావాలు ఇంకా ఎక్కడో మనసు మూలలో నుండి తనకు గుర్తు చేస్తుండటమే ఆ ఇబ్బందికి కారణం.

''పిల్లల్ని ఎక్కడో ఉంచి చదివిస్తున్నావట. వాళ్ళు చదివే ఆ మాత్రం చదువులకు ఉన్న ఊరు సరిపోలేదా?'' తెచ్చి పెట్టుకున్న పెద్దరికంతో కొడుకునుద్దేశించి అన్నాడు వీరభద్రరావు.

ఆ విషయంలో తండ్రి సలహా వినటానికి కూడా సీతారామ్ మనసు అంగీకరించలేదు.

అందుకే టాపిక్ మారుస్తూ ''మన ఊరెలా ఉంది?'' అని అడిగాడు.

''ఊరుకేం బాగానే ఉంది. కానీ నా పరిస్థితే బాగాలేదు. చేతిలో చిల్లికానీ లేదు. ఆరోగ్యం కూడా బాగుండటం లేదు. అందుకే నీ దగ్గర కాసిని డబ్బులేమయినా వుంటే పట్టుకెళదామని వచ్చాను. వైద్యం చేయించుకోవాలి''

మౌనంగా విన్నాడు సీతారామ్. ఆయన మాటల్లోని నిజానిజాలను కనిపెట్టాలనే ప్రయత్నం ఎంతమాత్రం చేయలేదు.

చేతిలో వేళ్లమధ్య సగం కాలిన సిగరెట్టు.. తాగి తాగి ఉబ్బుగా వున్న కళ్లు.. ఆయన అనారోగ్య విషయం మాత్రం కొంత నిజమే అయి వుంటుంది. ఎందుకంటే పై రెండింటికీ బానిస అయినవాడు అనారోగ్యం పాలు కావడంలో అవాస్తవమేమీ వుండదు.

తండ్రి ఇంకా ఏదో మాట్లాడుతుండటంతో మనసు అటు కేంద్రీకరించాడు సీతారామ్.

''ఎలాంటి మనిషి ఎలా అయిపోయాడు అని మన ఊరివాళ్లంతా నన్ను చూసి జాలిపడుతూ వుంటారు. ఓడలు బండ్లు అవటం, బండ్లు ఓడలవడం అంటే ఇదే. పూలమ్మినచోట కట్టెలమ్మడం అంటారే అలా వుంది ఆ ఊళ్లో నా దుస్థితి. అంతా విధిరాత, ఏం చేస్తాం'' రాను రాను ఆ మాటలు భరించడం కష్టమైపోతోంది సీతారామ్‌కి. ఎదుటివాళ్లను దద్దమ్మలుగా భావించి సెల్ఫ్‌పిటీ, మెట్టవేదాంతం, తెచ్చిపెట్టుకున్న వైరాగ్యంతో ఇంకా సానుభూతిని, జాలిని పొందాలని ప్రయత్నించే ఆయన్ను చూస్తుంటే సహనం చచ్చిపోయింది సీతారామ్‌కి. ఆగ్రహావేశాల్లో తొందరపడి తనెక్కడ మాట తూలుతానో అన్న భయంతో తనను తాను నిగ్రహించుకుంటూ ''ఎంత కావాలి మీకు?'' అని అడిగాడు ఠక్కున.

''ఓ ఐదు వేలయినా సర్దు!''

చకచకా అలమారా తెరిచి ఐదువేలు లెక్కపెట్టి తండ్రి చేతికందిస్తూ- కావాలనే వాచీ చూసుకుని ''కరెక్టుగా ఎనిమిది గంటలకు మీకు ట్రయిన్ వుంది. వెంటనే బయల్దేరకపోతే మీరు ట్రయిన్ మిస్సవుతారు'' అన్నాడు.

ఆ మాటలతో తెల్లబోయి చూశాడు వీరభద్రరావు. దాంతో చటుక్కున తల పక్కకు తిప్పుకున్నాడు సీతారామ్: తన మనసెక్కడ మెత్తపడుతుందోనన్న భయంతో.

గత్యంతరం లేక బ్యాగ్ తీసుకుని బయలుదేరాడు వీరభద్రరావు. 'స్టేషన్‌లో దింపాలా?' అని అడగాలని అనుకున్నా అడగలేకపోయాడు. తండ్రి చేసిన తప్పులకన్నా- ఆ తప్పులను కప్పిపుచ్చుకోటానికి ఆయన మాట్లాడే వేదాంతం, ఇంత జరిగినా ఇంకా ఆయన్ని వదిలిపెట్టని ఆ అహం, ఇవే సీతారామ్‌ని ఎక్కువగా బాధపెట్టాయి. అంతకన్నా 'నేను జీవితంలో చాలా తప్పులు చేశారా. అందుకే నీ ముందుకు రావాలంటే సిగ్గుగా వుంది' అని ఒక్కమాట అని వుంటే తండ్రిని క్షమించి వుండేవాడు.

## ఫ్రెండ్లీ అమృతా!

**షూటింగ్స్ టైంలో తారల కాన్‌సన్‌ట్రేషన్ అంతా సెట్స్ మీదే ఉంటుంది. అయితే అందాల భామ అమృతారావ్ షూటింగ్‌లో బిజీగా ఉంటూనే తనని కలవడానికి వచ్చిన పిల్లలతో సరదాగా గడుపుతోంది. మొన్నామధ్య 'లైఫ్ హో తో ఐసీ' చిత్రం షూటింగ్‌లో ఆమెని కలవడానికి చాలామంది పిల్లలు వచ్చారు. అయితే ఆమె వారిని కలవదనుకున్నారట. కానీ అందరి అంచనాల్ని తారుమారుచేసి ఆమె వాళ్లందరితో కాలక్షేపం చేసిందిట.**



కన్నకొడుకు ముందు అలా మాట్లాడటానికి, తప్పు ఒప్పుకోవటానికి చిన్నతనమనిపిస్తే- కనీసం ఆయన ఏమీ మాట్లాడకుండా మౌనంగా వుండిపోయినా ఆయన పరిస్థితికి కనీసం జాలిపడయినా తన దగ్గర ఆశ్రయం ఇచ్చేవాడేమో! తీవ్రంగా ఆలోచించాడు సీతారామ్.

★ ★ ★

ఆరోజు- గుడికెళ్లి వచ్చి చేతిలో ప్రసాదాన్ని భార్య పద్మావతికి ఇచ్చాడు సీతారామ్.

''మీరు గుడికి వెళ్లారా?'' అని బోలెడు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసింది ఆమె.

''అవును వెళ్లాను. అందులో అంతగా ఆశ్చర్యపోవాల్సింది ఏముంది?''

''మీరు నాస్తికులు కారా?''

''అలా అని నీకు నేను ఎప్పుడయినా చెప్పానా? ఆ మాటకొస్తే నీకన్నా నేనే పెద్ద భక్తుణ్ణి. గంటలు గంటలు దేవుడి ముందు కూర్చుని మంత్రాలు చదువుతూ పూజ చేస్తేనే భక్తి వున్నట్టు, లేకుంటే లేనట్టా? నా ఉద్దేశంలో- మనసు పెట్టి చేసే పూజ పది నిముషాలయినా చాలు. అయినా పూజకు లెక్కలేంటి. పొడుగు, వెడల్పుల కొలతలేంటి? ఎవరి వీలునిబట్టి వాళ్ళు, ఎవరి పద్ధతిలో వాళ్ళు చేస్తారు'' అన్నాడు సీతారామ్.

పద్మావతి మాత్రం తన చెవులను తాను నమ్మలేనంత ఆశ్చర్యంలో మునిగిపోయింది. అనుమాన నివృత్తి కోసం ''అయితే ఆరోజు మీరు పిల్లల చదువులను ఉద్దేశించి అన్న మాటలు?'' అని అడిగింది.

''ఏమన్నాను. ఏ పనిలో అయినా మూడొంతులు మన కృషి, ఒక వంతు ఆ దేవుడి సహకారం వుండాలని అన్నాను. భారం మొత్తం దేవుడి మీద వేసి, ఓ దండం పెట్టి ఊరుకునే సోమరిపోతులను ఆ దేవుడు కూడా పట్టించుకోడని అన్నాను. అంతే గానీ దేవుడు లేడని, అంతా మన ప్రతాపమే అని అనలేదే? నిశితంగా పరిశీలిస్తే మనిషి జీవితంలో వచ్చే కష్టాలు, నష్టాలు రెండు రకాలు అని గ్రహించవచ్చు. మొదటిది మనకు మనంగా తెచ్చిపెట్టుకున్న స్వయంకృతమైతే, రెండవది విధి వైపరీత్యం వల్ల అనుకోకుండా సంభవించే దారుణాలు, దుర్ఘటనలు''

''అయితే మీరు విధిని నమ్ముతారన్న మాట.''

''ఎందుకు నమ్మను? మానవాతీతమైన శక్తి ఏదయితే వున్నదో అదే విధి అంటే. ఉదాహరణకి- పిల్లలు చాలా కష్టపడి పరీక్షకు ప్రిపేరయ్యారనుకో- కానీ ఎగ్జామ్‌రోజు ఏ హై టెంపరేచరో వచ్చింది- లేదా ఎగ్జామ్ రాద్దామని సెంటర్‌కు వెళుతుంటే దారిలో ఏ యాక్సిడెంటో అయి ఎగ్జామ్‌కు వెళ్లవలసినవాళ్ళు హాస్పిటల్లో అడ్మిటయ్యారు. అది 'విధి' అంటే. ఒక వంతు దేవుడి సహకారం వుండాలని అన్నానే- అది ఇలాంటివి దృష్టిలో పెట్టుకుని అన్నదే. అలాగే ఈ దేశంలో పుట్టుగుడ్డులు, వికలాంగులు, వ్యాధిపీడితులు ఎందరో వున్నారు. వాళ్లందరూ విధి వంచితులే. ఇంకా చెప్పాలంటే 'అంతా మామూలుగానే వుంది. ఎవ్రిథింగ్ ఈజ్ నార్మల్' అని జనం అంతా నిశ్చింతగా తమ తమ ఇళ్లల్లో నిద్రపోతున్నప్పుడు ఏ భూకంపమో, ఏ సునామీనో వచ్చి క్షణాల్లో సర్వం తుడిచిపెట్టేసి- జనావాసాలను స్మశాన భూమిగా మార్చేసిందనుకో- అదీ వైపరీత్యమంటే. విధి ప్రకృతి రూపంలో బీభత్సం సృష్టిస్తున్నప్పుడు మనిషి శక్తి దానిముందు ఎంత? దాన్ని ఎవ్వరూ ఆపలేరు. అలాంటివాటిని ఫేట్ అని, కర్మ అని అనుకున్నా కొంత అర్థముంది.''

మంత్రముగ్ధయై భర్త మాటలు వింటూండిపోయింది పద్మావతి.

★ ★ ★

సీతారామ్ కొలీగ్ ఒకరు ఉన్నట్టుండి ఆరోజు అకస్మాత్తుగా యాక్సిడెంట్‌లో చనిపోయారు. ఆ వార్త వినగానే పెద్ద షాక్ అయింది ఆయనకు. ఆదరా బాదరా ఇంటికొచ్చి ఆ వార్త భార్యకు చెప్పాడు.

నలభై ఏళ్లయినా దాటని రాజారావ్ అకాల మృత్యువాత పడ్డాడని తెలిసి అవాక్కయింది పద్మావతి.

ఆయన భార్య రాగిణి పద్మావతికి కూడా పరిచయమే. అందుకే ఇద్దరూ కలిసి వాళ్లింటికి వెళ్లారు. శోకమూర్తిలా వున్న రాగిణి- సీతారామ్ దంపతులను చూస్తూనే బావురుమని ఏడ్చింది.

ఏం మాట్లాడటానికో నోరు పెగలలేదు పద్మావతికి.

ఆమెని ఎలా ఊరడించాలో, ఏం చెప్పి సాంత్వన పరచాలో అర్థం కాలేదు.

సీతారామ్ గద్గదస్వరంతో పరిస్థితికి తగ్గట్టుగా మాట్లాడి ఆమె దుఃఖాగ్ని మీద కాసిని నీళ్లు చిలకరించే ప్రయత్నం చేశాడు.

''చూడమ్మా రాగిణీ! నీ అన్నలాంటివాడిని చెబుతున్నాను. ఎలాగయినా ప్రయత్నించి కాస్త గుండెనిబ్బరం చేసుకో. పిల్లల ముఖం చూసయినా నువ్వు నీ దుఃఖాన్ని దిగమింగుకోక తప్పదు. ఏదయినా మన చేతిలో లేనిదానికి మనం ఏం చేస్తాం చెప్పు. ఇలా జరగవలసి వుంది. జరిగింది అంతే! రాజారామ్‌కు ఆయుష్షు అంతవరకే వుంది. అది త్వరగానే వెళ్లిపోయాడు'' అంటూ ఓదారుస్తుంటే ''ఇలా ఎందుకు జరగాలి అన్నయ్యగారూ- ఆ భగవంతుడు నాకెందుకు ఇంత అన్యాయం చేశాడు?'' అంటూ ఏడ్చింది రాగిణి.

''ఆ భగవంతుని ఎందుకు? ఏమిటి? అని ప్రశ్నించడానికి మనమెవరమమ్మా. పుట్టినప్పుడు మనం అడిగామని ఆయన మనల్ని పుట్టించాడా? అలాగే చావూ ఆయన ఇష్టమే. మన చేతుల్లో లేని దాని గురించి మనం ఎంతగా ఆలోచించి తలలు బద్దలుకొట్టుకున్నా ఏం ప్రయోజనం చెప్పు. ఇలాంటి కష్టసమయంలో వేదాంత రీతిలో ఆలోచించి మన మనసుకు మనమే ఊరట కలిగించుకోవడం తప్ప ఇంక చేయగలిగిందేమీ లేదు. భగవద్గీతలో ఆ శ్రీకృష్ణ పరమాత్ముడు ఏం చెప్పాడు- 'మరణం అంటే పాత వస్త్రం విడిచి కొత్త వస్త్రం కట్టుకున్నట్టే... అంతకన్నా ఇంకేమీ లేదు...' అంటూ ఈ విషయాన్ని చాలా తేలిగ్గా తీసుకోమని చెప్పలేదూ. అయినా మనిషి శరీరానికేగానీ ఆత్మకు చావు వుండదట. రాజారామ్ చనిపోయినా నీ మనసులో, నీ ప్రేమలో చిరంజీవిగానే వుంటాడు- బాధపడకమ్మా'' అంటూ అరటి పండు వలిచి చేతిలో పెట్టినట్లు ఆ కష్టసమయంలో ఆమెకు వేదాంత బోధ చేస్తుంటే, ఆశ్చర్యంతో పద్మావతే కాదు- చుట్టూ వున్నవాళ్లు కూడా అలాగే బొమ్మల్లా నిల్చుండిపోయారు.

ఎంత చక్కగా చెబుతున్నాడు ఈయన. ఆ మాటలు వింటుంటే 'నిజమే సుమా' అనిపిస్తోంది అనుకున్నారు ఎవరికి వారే. రాజారామ్ అంతిమ యాత్రలో పాల్గొని, బరువెక్కిన గుండెలతో ఇంటికి తిరిగివస్తున్న సమయంలో భర్తను ఉద్దేశించి అంది పద్మావతి.

''రాగిణిని మీరు చాలా నేర్పుగా ఊరడించారు. నాకయితే నోట్లో నుంచి ఒక్కమాటా పెగిలి బయటికి రాలేదు.''

''వేదాంతం తప్ప ఆ సమయంలో అంతగా దుఃఖితురాలైన ఆమెను ఓదార్చడానికి మరో మార్గం లేదు. కష్టసమయంలో వేదాంతం ఔషధంలా పనిచేస్తుంది ఎవరికయినా. మనసు చిన్నపిల్లలా ఊరడిస్తుంది. బుజ్జగిస్తుంది. లాలిస్తుంది. ఆ తరువాత కంటిమీద కునుకు వచ్చేలా జోకొడుతుంది. అందుకే మనిషి జీవితానికి వేదాంతం కూడా కొంత అవసరమే. సోమరితనానికి, పలాయనవాదానికి, తను చేసిన తప్పులను దేవుడి మీద తోసెయ్యడానికి మాత్రం వేదాంతాన్ని వాడుకుంటే- దాని వైశిష్ట్యానికే మచ్చ వస్తుంది. అది ఎక్కడ పడితే అక్కడ దుర్వినియోగమై, నలుగురిలో చులకనైపోతుంది. అలా జరగకుండా వుండాలంటే ధర్మాచరణ ఒక్కటే మార్గం. ఆ ఆచరణలో అరక్షణం కూడా తీరిక లేకుండా వున్నవాడికి తప్పించుకోవడానికి దొంగదారులు వెతకాల్సిన అవసరమే వుండదు'' అన్నాడు సీతారామ్. నిజమేననిపించింది పద్మావతికి. ఆ క్షణం నుంచీ- ఆమెలో భర్త మీద గౌరవమే కాదు, ఆయన ప్రతి మాట మీదా అత్యంత నమ్మకం ఏర్పడింది. ☆

